క్లుప్తంగా

'ఉపాధి'లో అవకతవకలపై జరిమానా

యాచారం: ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారికి ఉన్నతాధికారులు భారీ జరిమానా విధించారు. యాచారం మండల పరిషత్ కా ర్యాలయ సమావేశం హాల్లో శుక్రవారం రాత్రి 11 గంటల వరకు 24 గ్రామాలకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. 2023–24 ఏడాది కాలానికి గాను రూ.4.48 కోట్ల నిధులకు, 843 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వివరాలు వెల్లడించారు. ఈ విషయంలో వెలుగులోకి వచ్చిన అక్రమాలు, అవకతవకలకు బాధ్యులై న వారికి ఉన్నతాధికారులు రూ. 2,84,196 జరిమానా విధించారు. ఫీల్డ్అసిస్టెంట్లకు రూ. 4,921, పంచాయతీ కార్యదర్శులకు రూ. 17,277, సాంకేతిక సహాయకులకు రూ. 43,109, ఏపీఓ లింగయ్యకు రూ. 6,071, అటవీశాఖకు రూ. 2,04,258, పంచాయతీ రాజ్ ఏఈకి రూ.8,560 జరిమానా విధించినట్లు యాచారం ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి తెలిపారు.

జాన్సన్ గ్రామర్ స్కూల్ అరుదైన ఘనత


మధుహాసిత


అభినయ్


లాస్యప్రియ

సాక్షి, సిటీ బ్యూరో: ఐసీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి అరుదైన రికార్డు నెలకొల్పామని కుంట్లూరు జాన్సన్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. 17 మంది విద్యార్థులు 95 శాతంపైగా మార్కులు సాధించగా, 90 శాతం మార్కులు దాటిన వారు 60 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. రాఘవేంద్ర అభినయ్ (99 శాతం), సుంకరణం మధుహాసిత (98 శాతం), కందుల గీతిక లాస్య ప్రియ (97.3 శాతం), నిభనపురి నాగవిరాజ్ (96.5 శాతం), మొవ్వ యశస్వి (96.3 శాతం) మార్కులతో ఉత్తీర్ణులయ్యారని స్పష్టం చేసింది.

మల్లు రవిని గెలిపించండి

- జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి
- ఇంటింటి ప్రచారం, బైక్‌ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు


ఆమనగల్లు:ప్రచారం చేస్తున్న కేశవులు, జంగయ్య

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గుర్రం కేశవులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల మానయ్యలు కోరారు. నుచ్చుగుట్ట తండా, సాకిబండ తండాలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కేంద్రంలో అధికారంలోకి వస్తే చేపట్టే పథకాల గురించి వివరించారు. కృష్ణనాయక్, ఖాదర్‌ఖాద్రి, కాలె మల్లయ్య, మల్లేశ్, యాదయ్య, కొండల్, చందు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో భారీ ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో బీక్యానాయక్, యాట నర్సింహ, బీచ్యానాయక్, హన్మానాయక్, భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల: కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన సాధ్యమని మాడ్గుల మండల అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి అన్నారు. శనివారం మాడ్గుల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లు రవిని గెలిపిస్తే సంక్షేమ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్స్ కొప్పు జగన్ గౌడ్, శేఖర్ రెడ్డి, సూదిని శ్రీనివాస్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బట్టు అనురాధ, యూత్ మండల అధ్యక్షుడు దళపతి గౌడ్, వెంకటయ్య, రమేశ్, శివ, బషీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: కాంగ్రెస్ సీనియర్ నేత, శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసురెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం దేవుని పడకల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధిహామీ కూలీల వద్ద వెళ్లి ప్రచారం చేశారు. ఈవీఎం ప్యాడ్‌లు, బ్యాలెట్ పేపర్లు చూయిస్తూ మల్లు రవికి ఓటు వేయాలని అవగాహన కల్పించారు. మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, కాసు శ్రీనివాసురెడ్డి, ఎంపీటీసీ రమేశ్, బిక్షపతి, కృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను


మాట్లాడుతున్న కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను

ఆమనగల్లు: 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కల్వకుర్తి ఆర్డీఓ, ఎన్నికల అసిస్టెంట్ రిటరి ్నంగ్ అధికారి శ్రీను తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఆమనగల్లు, కడ్తల మండలాల పరిధిలో శనివారం ఆయన పర్యటించి పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కల్వకుర్తి అసెంబ్లీ నియోజక వర్గంలో మొత్తం 2,44,405 మంది ఓటర్లు ఉన్నారన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలో గతంలో 262 పోలింగ్‌కేంద్రాలు ఉండగా, కొత్తగా మైసిగండి, గడ్డమీది తండా, కంటోనిపల్లి, ఉప్పలగట్టు తండా, కేస్లీతండా, గౌరారం , శంకరకొండ తండా, గోవిందాయిపల్లి తండా, పెద్దవేములోని బావితండాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కల్వకుర్తి పరిధిలో 66 సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను గుర్తించినట్లు, దాని కోసం పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారన్నారు. ప్రతీ ఓటరు ఓటు వినియోగించుకోవాలని ఆర్డీఓ శ్రీను కోరారు.


మాట్లాడుతున్న ఎస్ శ్రీకాంత్

తలకొండపల్లి: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో, పట్టణ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సమావేశాలు, సభలు, ర్యాలీలు నిషిద్ధమన్నారు. జనం గుంపులు, గుంపులుగా ఉండొద్దని, ఐదు గురి కంటే ఎక్కువ ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇబ్రహీంపట్నంలో పోలీస్ కవాత్


కవాతు చేస్తున్న పోలీసులు

ఇబ్రహీంపట్నం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వినియోగించుకోవాలని శనివారం ఏసీపీ రాజు తెలిపారు. ఇబ్రహీంపట్నంలో పోలీసులు కవాత్ నిర్వహించారు. ప్రజలకు రక్షణగా తాముంటామని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, గొడవలు, ఇబ్బందులు సృష్టించినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ఏసీపీ తెలిపారు. మద్యం, డబ్బులు పంపిణీ చేసినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు మారయ్య, మైబెల్లి, నాగరాజు, రామకృష్ణ, ఏఎస్ఐ రత్నయ్య, జలంధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిద్దాం

జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్


కడ్తాల్: మాట్లాడుతున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని నుచ్చుగుట్ట తండా, సాకిబండ తండాలలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోళ్యనాయక్, గన్యనాయక్, రమేశ్‌నాయక్, మల్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో భారీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగైదు నెలల్లోనే ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి:

తలకొండపల్లి: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నమ్మొద్దని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. చౌదర్‌పల్లి, వెంకటాపూర్, వెల్జాల్, జూలపల్లి, అంతారం, తదితర గ్రామాల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలిపించాలని ప్రచారం చేశారు. జైపాల్‌యాదవ్‌తో పాటు, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, శ్రీశైలంగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలపురం శ్రీనివాసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ గెలుపే లక్ష్యం

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భాషయ్య

మంచాల: బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపే లక్ష్యమని జిల్లా ఉపాధ్యక్షుడు దన్నె భాషయ్య పేర్కొన్నారు. శనివారం మంచాల మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలను కలిసి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవాలంటే బీజేపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, యాదగిరి, కృష్ణ, శ్రీను, రాములు, సైదులు, శేఖర్, పరమేష్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయమని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మంతన్‌గౌరెల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్ద కెళ్లీ ఉపాధి పనులకు కేంద్రమే నిధులు ఇస్తుందని కమలం పువ్వు గుర్తుకే ఓటేయాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి


ఆరుట్లలో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

మంచాల: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన ఎంపీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల పాలనలో ప్రజలు విసుగెత్తి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మండల అధ్యక్షుడు చీరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.